



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 21 సెప్టెంబర్ 2025


## సమాచార హక్కు చట్టం -2005ను

# అధికారులు పక్కాగా అమలు చేయాలి

● రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.జి. చంద్రశేఖర్ రెడ్డి ● వికారాబాద్ లో పర్యటించిన ఆర్.టి.ఐ యాక్ట్ కమిషనర్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు సమాచార హక్కు చట్టం-2005 పై పిఐఓ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్, వైష్ణవి మేర్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడు తూ...., వికారాబాద్ జిల్లాలో 137 సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగు లో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జిరో గా చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని,

మిగతా 3లో

# రెడ్డి రాజ్యాన్ని

## భూ స్థాపితం చేయడమే జెఎసి లక్ష్యం

● విశారధన్ మహరాజ్ ● రంగారెడ్డి జిల్లా జెఎసి ఆవిర్భావం



**మహేశ్వరం,మేజర్ న్యూస్ (సెప్టెంబరు 20) :** రంగారెడ్డి జిల్లాలో రెడ్డి రాజ్యాన్ని భూస్థాపితం చేయడమే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ లక్ష్యమని జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ తెలిపారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా ప్రారంభ జేఏసీ సదస్సుకు ముఖ్య అతిథిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో దాదాపు 70 ఏళ్ళు రాజకీయమంతా రెడ్ల ఆధిపత్యంతో నడుస్తుందని విశారదన్ అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజకీయ చైతన్యం మహనీయులు పరిపాలించిన పూర్తి చరిత్ర రాజాతత్వం తెలియజేసి బిసిఎస్ ఎస్టిలను జేఏసీ చైతన్యం చేస్తుందని అన్నారు అనాదిగా వివిధ కులాలుగా విడిపోయిన 90% శ్రామిక వర్గాన్ని జేఏసీ వేదికగా ఏర్పాటుచేసి రాజాధికారం కోసం తెలంగాణలో బీసీఎస్సీఎస్టీల రాజాధికారం కోసం కృషి చేయాలని మార్గ నిర్దేశం చేశారు ఈ సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ ఐఏఎస్ చిరంజీవి మాట్లాడుతూ

మిగతా 2లో



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత తెలియజేశారు. బతుకమ్మ పండుగ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో శనివారం కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నీ సందడి చేశారు....

కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 20):



# ఇసుక అక్రమ రవాణాపై..ఉక్కుపాదం



● రెచ్చిపోతున్న ఇసుక మాఫియా.. పోలీసులకు సవాల్‌గా మారుతున్న అక్రమ రవాణా
● అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బైక్‌పై వెంబడించి పట్టుకు ఎస్ఐ విఠల్ రెడ్డి
● ఇంద్రమ్మ ఇండ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా..!

వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్: (సెప్టెంబర్20):మండల కేంద్రంలో సంగెంకుర్దు కాక్రవేణినది, గోవింద రావుపేట్ దేవనూర్ నుండి అక్రమ ఇసుక రవాణాకు ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా రెచ్చిపోతున్న ఇసుక మాఫియా పోలీసులకు సవాల్‌గా మారిన ఇసుక

మిగతా 3లో



## పైసలే లేవు.. పండగ నిర్వాహణ ఎలా..?

● పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారిన పండుగ ఏర్పాట్లు
● సంవత్సరం గడిచినా విడుదల కాని గత సంవత్సరపు పండుగ ఎస్ఎఫ్‌సీ నిధులు ● ఆర్థిక, మానసిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ప్రభుత్వ ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) : తెలంగాణలో బతుకమ్మ అతిపెద్ద పండుగ.. గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ.

6లో

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**● మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య**

**● దాతల సహకారం అభినందనీయం : ఎచ్‌హెం యాదగిరి**

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) : గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య తెలిపారు. శనివారం మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టమ్ (మైక్ సెట్)ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి రాజకీయ పార్టీలకతీతంగా కృషి చేస్తారని అన్నారు. గతంలో కూడా దాతలు, యువజన సంఘాల నాయకులు పాఠశాల అభివృద్ధికి కృషి చేసినట్లుగా ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

**★ దాతల సహకారం అభినందనీయం :**

పాఠశాల అభివృద్ధికి గ్రామంలో దాతలు, యువజన సంఘాల నాయకులు చేస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు యాదగిరి అన్నారు. పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేసిన దాత ముత్యమయ్యకు, కుటుంబ




సభ్యులకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం నారాయణ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మెన్ పల్లాటి జగన్, ఉపాధ్యాయులు నవనీత, సునీత, లావణ్య, ప్రభావతి, సరస్వతీ, బాలు నాయక్, ఐలయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**జల్ పల్లి మున్సిపల్ అధికారుల పనితీరుపై సమీక్ష సమావేశం**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):జల్ పల్లి మున్సిపాలిటీల్లో ప్రతి ఒక్క అధికారి తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి జి వెంకటనారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారుల పనితీరుపై వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు నిర్వహిస్తున్న విధులను మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ విభాగంలో బిల్ కలెక్టర్లు లక్ష్యం మేరకు వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేసి, రికార్డ్ చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో డ్రైనేజీ పనులు, వీధి దీపాలు, నీటి సరఫరా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, వర్షాకాలం దృష్ట్యా అత్యవసర పనులు త్వరగా పూర్తి చేసి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పెండింగ్ లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరిగితే వెంటనే కూల్చేయాలని, అనధికార నిర్మాణాలపై నోటీసులు ఇవ్వాలని అన్నారు. శానిటేషన్ విభాగంలో రోజువారి చెత్త సేకరణలో తడి, పొడి చెత్త వేరుచేసి, రోడ్లు శుభ్రపరిచే పనులు, డ్రైనేజీ శుభ్రత పనులు పర్యావేక్షించాలన్నారు. మార్కెట్, కంపోస్ట్ యాడ్ శుభ్రతను కాపాడాలని, ఆర్గానిక్ కంపోస్ట్ తయారు చేసే రైతులకు విక్రయించాలన్నారు. అకౌంట్స్ విభాగంలో



జీతాల చెల్లింపులు సమయానికి జరిగే విధంగా చూడాలని అన్నారు. అన్ని రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించాలని, బడ్జెట్ ను అనుసరించాలని తెలిపారు. ఎస్టాబ్లిష్ మెంట్ విభాగంలో ఉద్యోగుల బెనిఫిట్స్, ఇంక్రిమెంట్ పెండింగ్ జీతభత్యాలు చెల్లించాలన్నారు. మెప్మా విభాగంలో వీధి వ్యాపారుల పథకాలపై ఆన్లైన్ లావాదేవీలు జరపాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి పొందేలా చూడాలన్నారు. వన మహోత్సవంలో నాటిన మొక్కల జీవన శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ ఇష్రత్ ఆయేషా తాన్వీర్, మేనేజర్ ఎస్‌ఎం అర్షద్ అహ్మద్, రెవెన్యూ అధికారి జ్యోతి రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ మెయిన్ బాబా, జూనియర్ అకౌంటెంట్ అబ్దుల్ హకీమ్, మహేష్, టిఎంసి ఇంచార్జ్ శివకుమార్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**● చరికొండలో సిసి కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్, ఏసిపి లక్ష్మినారాయణలు**

**● కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, యువతతో కలిసి సిసి కెమెరాలు ప్రారంభించిన డిసిపి రాజేష్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని శంషాబాద్ డిసిపి రాజేష్ అన్నారు. నేరాల అధుపు, దంగతనాల నివారణకు గ్రామాల ప్రధాన కూడళ్ళతో పాటు వర్తక, వాణిజ్యకేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకునేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో శనివారం సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్, ఏసిపి లక్ష్మినారాయణలు హాజరై



కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, యువతతో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిసిపి, అడిషనల్ డిసిపి, ఏసిపిలు ప్రారంభించి యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివదత్త, సరికొండ గ్రామస్తులు సాయికుమార్ మహేందర్, గణేష్ , మహేష్, నర్సింహులు, రాములు, బల్వంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువన్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను యువన్ హై స్కూల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో స్కూల్ ఆవరణలో బతుకమ్మ ఆడారు. చక్కటి ప్రదర్శన నిర్వహించిన వారికి స్కూల్ చైర్మన్ తాటి మహేష్, ప్రిన్సిపల్ కం అకాడమిక్ డైరెక్టర్ తాటి సుజాత బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులకు చదువుతోపాటు, సాంస్కృతిక సంప్రదాయాలు, మన పండుగల విలువల గురించి తెలియజేయ డంలో యువన్ స్కూల్ ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో డైరెక్టర్ సుమ, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రెడ్డి రాజ్యాన్ని భూ స్థాపితం చేయడమే జెఎసి లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రంలో బడ్జెట్ రాజకీయ పదవులు అన్నింటిలో బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పారు రైతుబంధు అంతా రెడ్డి బంధుగా మారిందని, కమ్మ, రెడ్డి, వెలమలను వీఆర్కే గా వర్ణిస్తూ వాళ్ళ ఆదిపత్య అహంకారంతో బీసీ ఎస్టీలపై చేసే దోపిడిని జేఏసీ పేరుతో ఆరంభమైన వేదిక లో ఒకటై రాజ్యాధికారం పట్టుకొని వాళ్ళ మెడల్ పంచాలని తెలిపారుప ఈ సమావేశంలో నాగం కుమారస్వామి, రాఘవేంద్ర ముదిరాజ్, రాసాల వినోద్ యాదవ్, దాసోజు లలిత, తులసి రవీందర్, మంచాల బిక్షపతి, గంట్లవెల్లి రాకేష్, అమరేందర్, లాలయ్య ముదిరాజ్, రాజు ముదిరాజ్, నరసింహ, భవాని శేఖర్, దేవేందర్, రవి, గజ్జల భాస్కర్, అనోక్, ఆంజనేయులు, దేవేందర్, రాములు,బడుసు రవీందర్,దేవేందర్, యాదయ్య, రాజశేఖర్, కుమార్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పెంచాలని గ్రామపంచాయతీ ముట్టడి

**● వీహెచ్‌పీఎస్ మండల అద్యక్షుడు అశ్వాల బాల్‌రాజ్**

**● ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్ మాదిగ**




మంచాల గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందిస్తున్న పింఛన్‌దారులు

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) : వికలాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం నోముల, మంచాల గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ మండల అద్యక్షుడు అశ్వాల బాల్‌రాజ్, ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చలో గ్రామపంచాయతీ కార్యాలయం పిలుపులో భాగంగా మంచాల, నోముల గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు పింఛన్ దారులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు రూ. 6వేలు, వృద్దులకు , వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పంచాయతీ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్దులు, ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బతుకమ్మ సంబరాలు



కొందుర్గు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి శివారులో ఉన్న కేజీబీవీ పాఠశాల లో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. విద్యార్థులందరూ తయారు చేసిన బతుకమ్మలను ఒక దగ్గరకు చేర్చి, బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో వారితో బతుకమ్మలను తయారు చేయించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో కూడా బతుకమ్మ సంబారాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన బతుకమ్మలతో ఆడిపాడారు.



ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు

# సమాచార హక్కు చట్టం -2005ను అధికారులు పక్కాగా అమలు చేయాలి



మొదటిపేజీ తరువాయి... ఇతరులు 10 రూపాయల కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సమాచారం పొందవచ్చని అన్నారు.
4(1 బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్ లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్ కార్డు గ్రామ సమాచారం అడిగి నప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు.ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.పిఐఓ ఇచ్చిన సమాచారం సంతృప్తి చెందని పక్షంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం చట్టంపై పిఐఓ,ఏపిఐ లకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు సమాచార హక్కు చట్టం 2005 చాలా దోహదం చేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓ లకు ఆర్టిఐ చట్టంపై కల్పిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం చాలా ముఖ్యమైనదని జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర సమాచార కమిషన్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆర్టిఐ చట్టం పై ప్రతి ఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి దరఖాస్తుదారుకు పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు.ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 137 ఆర్.టి.ఐ ఆప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నదని తెలిపారు. జిల్లాలో ఆర్టిఐ దరఖాస్తులు పెండింగ్లో లేకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు.రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహసిన్ పర్వీన్, దేశాల భూపాల్, బి.అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల లు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ..
ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్ళేందుకు వారదులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టం పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. 2005 లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా,ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. 2 సంవత్సరాల పైగా ఆర్టిఐ కమిషన్ లేని కారణంగా సుమారు 17000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగు వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలు లో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు.మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81(j) ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవ్వవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు. మన దేశంలో తెలంగాణ రాష్ట్రం సమాచార హక్కు చట్టం అమలులో మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లాలో పెండింగ్ ఉన్న137 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు.ముందుగా కల్లెక్టేట్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రధాన కమీషనర్లు పోలీస్ గౌరవ వందనము స్వీకరించి, తదనంతరము మొక్కలు నాటి నీళ్ళు పోశారు.ఈ సమావేశంలో పిఐఓలు , ఏపిఐఓలు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై..ఉక్కుపాదం




మొదటిపేజీ తరువాయి... మాఫియా రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల కు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు ఇసుక కోసం అనుమతి ఇవ్వడంతో కొందరు ఇందిరమ్మ ఇల్లు కాకుండానే ప్రైవేట్ లో విక్రయించడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరిట రెండు ట్రిప్పులు ఇసుక అనుమతి ఉంటే 8 ట్రాక్టర్లు అక్రమ ఇసుక దందా ఇసుక విక్రయదారులు తమ ట్రాక్టర్లలో ప్రభుత్వానికి పనులు చెల్లించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమ ఇసుక దందా చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అనుమతులు ఇవ్వాలని అధి కారులకు ప్రజా ప్రతినిధులు కోరడంతో ఇదే అదునుగా ఇసుక విక్రయదారు లు ఇసుకకు ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా నేరుగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక తరలిస్తూ అక్రమదందా చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించా రు.అక్రమంగా ఇసుక దందా చేయకుండా నిబంధనల ప్రకారంగా అధికారులు పర్యవేక్షణ చేసి అక్రమ దందాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని చాలామంది ప్రజలు కోరుతున్నారు.శనివారం ఉదయం సంగెంకుర్దు కాక్రావేణి వాగు నుండి రెండు ట్రాక్టర్లు టీఎస్ 34 టిఏ 4861/టీఎస్ 34,జి 9932,దేవనూర్ ట్రాక్టర్ టీఎస్ 34 టీఎ2332 నంబరు గల ట్రాక్టర్ ను పోలీసులు తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు పక్క సమాచారంతో అక్కడికి వెళ్లిన పోలీసులు అనుమతులు చూపించాలని ఎస్ఐ కోరగా తప్పించుకొని పారిపోతున్న టాక్టర్ల డ్రైవర్లను బైకుపై వెంబడించి పట్టుకొని యాలాల పోలీస్ స్టేషన్కు తరలించిన ట్రాక్టర్లను స్టేషన్ తీసుకొచ్చి సీజ్ చేసినట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# పెన్షన్లు పెంచాలని డిమాండ్ - మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మేడ్చల్, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 20:** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. వికలాంగులకు నెలకు రూ.6,000 ఇవ్వాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు తదితరులకు రూ.4,000 వరకు పెంచాలని, పూర్తి కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి రూ.15,000 ఇవ్వాలని కోరారు. అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ ఇంచార్జ్ డబిల్ పురం పరశురాం మాదిగ, ఎర్రవల్లి బాలనరసింహ మాదిగ, జీడిపల్లి రామకృష్ణ, మల్లేష్, శ్రీను, ధీరజ్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం ప్రభుత్వ భూమిపై కలెక్టర్ దృష్టి

- అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఆదేశాలు
- ప్రహారీ నిర్మాణానికి సూచనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 20):** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలోని 307 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కాపాడటం రెవెన్యూ సిబ్బందికి అత్యంత కీలక బాధ్యత అని గుర్తుచేశారు. ఎంత విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి ఉందో, అందులో ఎన్ని ఆక్రమణలు జరిగాయో మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ శ్యాంప్రకాష్ భూ మ్యాప్ ఆధారంగా ప్రభుత్వ భూమి స్థితి, ఆక్రమణల వివరాలను కలెక్టరుకు సమగ్రంగా తెలియజేశారు. కలెక్టర్ మను చౌదరి వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రభుత్వ భూమిని భద్రపరచాలని ఆదేశించారు. భవిష్యత్‌లో ఆక్రమణలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ భూమికి ప్రహారీ నిర్మించాలని, అందుకు కావలసిన పూర్తి వివరాలను నివేదిక రూపంలో తనకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ సుజాత, డిప్యూటి ఎంఆర్ఓ మల్లికార్జున్, డిప్యూటి ఐఓఎస్ శ్రీనివాసచారి, ఆర్ఐ కలీం తదితరులు పాల్గొన్నారు.



గాజుల రామారం ప్రభుత్వ స్థలాన్ని ఆర్డీవోతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్

# సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ బతుకమ్మ సంబరాలు





**చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)** తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన సమీపంలో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తల్లిదండ్రులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందని, రంగురంగుల పూలతగో బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా బతుకమ్మ సంబరాలు కొలుస్తారని తెలిపారు. మన సంప్రదాయాలను విద్యార్థులకు తెలిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

केनरा बैंक Canara Bank **MEHDIPATNAM BRANCH, HYDERABAD**

It is hereby informed to the general public that Bank NND (PIGMY) Agent Name **C.Ram S/o c vittal rao** Mehdipatnam branch NND/ pigmy Agent resigned on date 03/07/2025 and same was accepted by the bank on 30/07/2025. In this regard we request the general public and customers of our Branch to bring notice of the branch in respect of NND (PIGMY) pending claims within 15 days from the date of this pub-lication. No claims will be allowed after the expiry of the prescribed Period. The Customers are advised not to deal with the agent for any further NND deposits.

Sd/- **Authorised Officer, Mehdipatnam Branch, Hyderabad**

केनरा बैंक Canara Bank **మెహదీపట్నం బ్రాంచ్, హైదరాబాద్**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ఎన్ఎన్ఎ(పిఐజిఎంవై) ఏజెంట్ సి. రామ్, S/o సి. విఠల్ రావు, మెహదీపట్నం బ్రించ్, NND/ pigmy ఏజెంట్, రిజిస్టర్ అయిన తేది: 03-07-2025, 30/07/2024న ఎన్ఎన్ఎ ఏజెంట్గా రాజీనామా చేశారు మరియు దానిని బ్యాంకు వారు ఆమోదించియున్నారు. ఈ విషయములో మేము సాధారణ ప్రజానీకాన్ని, మరియు మా బ్రాంచి బ్యాంకు యొక్క ఖాతాదారులను కోరడమేమనగా ఎన్ఎన్ఎ (పిఐజిఎంవై) ఖాతాలకు సంబంధించి ఏవేని క్లెయిమ్లు ఉన్నచో ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు బ్యాంకు వారి దృష్టికి తీసుకురావలెను మరియు నిర్ణీత కాలవ్యవధి ముగిసిన తరువాత ఎటువంటి క్లెయిమ్లు అనుమతించబడవు. ఖాతాదారులకు సూచించడమేమనగా తదుపరి ఏవేని NND డిపాజిట్ల కొరకు సదరు ఏజెంట్‌తో లావాదేవీలు జరుపరాదు.

**సం/- అధీకృత అధికారి, మెహదీపట్నం బ్రాంచ్, హైదరాబాద్**

# కె.ఎస్ రత్నంకు ఏం హోదా ఉందని నాపైవిమర్శలు

- పార్టీలు ఎవరు మారారో ఆత్మ విమర్శ చేసుకోవాలి
- నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం
- ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20):** చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంకు ఏం హోదా ఉంది....నాపై విమర్శలు చేయడం మంచి పద్దతి కాదని, అవును నేను పైరవీకారినే నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం పైరవీ చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... పార్టీలు ఎవరు మారారో ఆత్మవిమర్శ చేసుకోవాలని, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం టీడీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మారారని తెలిపారు. నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 100 పడకల ఆసుపత్రికి రూ.17కోట్లు, ఎస్సీ సబ్‌ప్లాన్ రూ.12కోట్లు, హెచ్ఎండీఏ నిధులు రూ.9కోట్ల90లక్షలు, బస్సు డిపో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ ఎంపీ గోరంతది కొండంతా చేస్తున్నారన్నారు. ఎంపీ చేసే అభివృద్ధిని స్వాగతిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నిధులు కూడా అవసరమన్నారు. తాను మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు చేవెళ్ల గ్రామానికి, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్లను వేయించానని, 5మండలాల్లో 5వేల మెట్రిక్ టన్నుల గోదాంలు, ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్లు, ప్రతి క్లస్టర్‌కు రైతు వేదికలు, 3కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామపంచాయతీలు, ఈసీ,మూసీలపై బ్రిడ్జీలు మంజూరు చేయించనన్నారు. చందనగర్-కవెలిగూడ వయా పెద్దమంగళారం, మొయినాబాద్, సురంగల్,శ్రీరాంనగర్,వెంకటాపూర్ రోడ్డుకు 16కిలో మీటర్లకు రూ.55కోట్లు, దేవరంపల్లి-శంకర్‌పల్లి రోడ్డుకు 14కిలోమీటర్లు రూ.60కోట్లు, చిట్టెంపల్లి-కౌకుంట్ల రోడ్డుకు 7.9 కిలోమీటర్లకు రూ.22కోట్లు, హిమయత్‌నగర్-తంగడపల్లి, ఎల్వార్తి-ప్రొద్దటూర్ రోడ్డుకు 3కిలో మీటర్లకు రూ.10కోట్లు, ఎక్‌మామిడి-మైతాప్‌ఖాన్‌గూడ డబల్ రోడ్డుకు 5కిలో మీటర్లకు రూ.25కోట్లు, మొత్తం 69కిలో మీటర్లకు రూ.172కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, మాజీ ఎమ్మెల్యే రత్నంకు దమ్ము, దైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని, నువ్వు 1995 జడ్పీచైర్మెన్‌గా ఉన్నప్పటి నుంచి ఎన్ని నిధులు తెచ్చావో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి 30ఏళ్ల క్రితమే మంజూరులో ఉందని, ఎన్‌జిటి కేసుతో ఆగిపోయిందని, పర్యావరణ ప్రేమికులతో మాట్లాడుతున్నామని, త్వరలో రోడ్డుకు మోక్షం లభిస్తుందని తెలిపారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఎంపీ కాకముందే నేవీ రాడార్ పరిశీలనలో ఉందన్నారు. ఎంపీ నిధులతో చేపట్టే పనులను ఎం హోదా ఉందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ప్రారంభిస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, ముడిమ్యాల సోసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, జహంగీర్, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, డైరెక్టర్లు జనార్దన్, మల్లేష్, మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు దర్శన్, జనార్దన్‌రెడ్డి, నరేందర్‌గౌడ్,విజయ్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

**సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం చేవెళ్ల, శంకర్‌పల్లి, నవాబ్‌పేట్, మొయినాబాద్, షాబాద్ మండలాలకు సంబంధించి 145మంది లబ్దిదారులకు రూ.65లక్షల67వేల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కాలె యాదయ్య అందజేశారు. పేదల సంక్షేమమే నా ధ్యేయమని, నియోజకవర్గ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ముఖ్యమంత్రి సహాయనిధి ఇబ్బందుల్లో ఉన్న ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.10కోట్ల సీఎం సహాయనిధి చెక్కులు అందించామన్నారు. లబ్దిదారులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, పేదల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు.




# పట్టుదలతో సాదించలేనిది ఏదీ లేదు

- మెడిసిన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రేయాశుక్లా
- అభినందించిన బీకె చాంబర్స్ న్యాయవాదులు



ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉచిత సీట్ సాదించిన శ్రేయాశుక్లాను అభినందిస్తున్న న్యాయవాదులు కరీమ్, బసప్ప, తండ్రి శుక్లా

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 20):** పట్టుదలతో శ్రమిస్తే సాదించలేనిదంటూ ఏదీ ఉండదని విద్యార్థి శ్రేయాశుక్లా నిరూపించిందని షాద్‌నగర్ బీకె చాంబర్స్ అధినేతలు న్యాయవాదులు కరీమ్, బసప్ప కొనియాడారు. ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామ పరిధిలోరి దేవశ్రీ పరిశ్రమలో సుధీర్ఘ కాలంగా మేనేజర్‌గా పనిచేస్తున్న శుక్లా కూతురు శ్రేయా శుక్లా ఆలిండియా స్థాయిలో నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్ర స్థాయిలో 388వ ర్యాంకు సాదించిన శ్రేయ శుక్లాను పట్టణంంలోని బీకె చాంబర్స్‌లో ప్రముఖ న్యాయవాదులు కరీమ్, బసప్ప తదితరులు ఘనంగా సత్కరించారు.

షాద్‌నగర్ సమీపంలోని హెరిటేజ్ వ్యాలీ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థి శ్రేయా ఇంటర్మీడియట్ విద్యను బాచుపల్లిలోని శ్రీచైతన్య కళాశాలలో పూర్తి చేసింది. గతేడాది నీట్ పరీక్షలకు హాజరైనా సరైన ఫలితం రాలేదు. దీంతో విద్యార్థి తండ్రి అమ్మాయి చదువుకోసం స్థిరాస్థి అమ్మడానికి సిద్దమవ్వగా తండ్రిని వారించింది. ఎలాగైనా సరే కష్టపడి వచ్చే ఎంబీబీఎస్ సీట్ సాదిస్తానని తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం శ్రేయా శుక్లా నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరచడం పట్ల ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కరీమ్, బసప్ప మాట్లాడుతూ తండ్రి ప్రోత్సాహం తోనే శ్రేయా ప్రతిభ కనబరిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆడపిల్లలను చదువులో ప్రోత్సహిస్తే ఎలాంటి విజయాలు సాదిస్తారనే దానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రతి తల్లితండ్రులు ఆడపిల్లలను ప్రోత్సహించాలని వారు కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ సూచించారు. మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలీబాల్ బాలుర విభాగంలో మొదటి స్థానంలో నిలిచి కప్ కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో పిడీ అబ్దుల్లా, విజయమోహన్‌రెడ్డి, గ్లోరి, కౌసల్య, శ్రీవాణి, కరుణాకర్, కృష్ణ, ఎండి బషీర్, గిరిజ, సునోద్దీన్, సర్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రెషర్స్‌డే హంగామా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ మంగరాజు, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారి జయంతి, దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌లు మాట్లాడుతూ..విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మంచి విద్యతోనే సాధ్యమని అన్నారు. పూర్వ విద్యార్థులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఇంటర్ లో వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనభర్చిన విద్యార్థిని విద్యార్థులను గుర్జిగల్ల వీరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుమతి అదజేశారు. స్వాగతోత్సవంలో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు సైదులు, పర్వతాలు గౌడ్, జ్యోతి,శారద,ప్రవీణ,రామారావు, రామిరెడ్డి, శ్రీనివాస్, రవిచందర్, కుమార్,రాధ, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కలిసి నాయకులు



కోదండరెడ్డికి కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి, సభ్యులు మరికంటి భవాణిలను నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న సత్తినేటి వెంట్రామ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పల్స మహేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి,బొమ్మకూరి ప్రశాంత్ కుమార్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు కోర్పోలు రాణప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు సోలీపేట అమరేందర్‌రెడ్డి, సురసాని గోపాల్‌రెడ్డి,దంతోజు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు జంగారెడ్డి గ్లోబల్ శాంతి ఆవార్డుకు ఎంపిక



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): గత ఇరువై ఐదు సంవత్సరాలు నిరంతర ప్రజాసేవ, బలహీన వర్గాల అభివృద్ధికి సేవలు అందిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి గ్లోబల్ శాంతి అవార్డుకు ఎంపికైనట్లు తెలంగాణ సిటిజన్స్, కౌన్సిల్, రాష్ట్ర కోఆర్డినేటర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరానికి గాను అంతర్జాతీయ శాంతి దినోత్సవం పుర్కరించుకుని ఈఅవార్డుకు ఎంపిక అయినట్లు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఏనుగు జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో 25 సంవత్సరాల నుండి గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం, మహిళా సంక్షేమం, ఉపాధిరంగంలో యువకులను ప్రోత్సహించే ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు.నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,శాంతిసామరస్యానికి పాటుపడటం, ఉచిత ఆరోగ్య శిభిరాలు, లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, అన్ని వర్గా ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు.

# ఇసుక ఫ్రీ.. రవాణా డబుల్...

## ఇబ్బందుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

**తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** చారానా కోడికి.. బారాణా మసాలాలా ఉంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిస్థితి. పేరుకు ప్రభుత్వం ఇసుక ఫ్రీగా ఇస్తున్నట్లు చెబుతున్నా రవాణా ఛార్జీల పేరుతో యజమానులు డబుల్ చార్జీలు దండుకుంటున్నారు. వాగులు, ఇసుక రీచ్‌లు లేవు. ఇసుక రీచ్‌లు, వాగులున్న మండలాల్లో ఇసుక సరఫరాలో ఇబ్బంది లేకున్నా వాగులు లేని చోట పరిస్థితి దారుణంగా ఉంది. తాండూరు మండలం ఖాజాపూర్, చంద్రవంచ,చిట్టి ఘనపూర్, గ్రామంలో ఇసుక ఎక్కువగా ఉండేది కానీ చెక్ డాం నిర్మించడంతో ఇసుక చెక్ డాం దగ్గరే అగడంతో చుట్టు పక్కల గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కావాలంటే వారు యాలాల మండలంలోని వాగులపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో వారు అక్కడి ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు.మండల పరిధిలో సుమారుగా 600 ఇండ్లు ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

ఇందులో దాదాపు 200కు పైగా పైచిలుకు ఇళ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా చాలా చోట్ల పనులే మొదలు పెట్టని పరిస్థితి ఉంది. బేస్మిట్ లెవెల్ వరకు నిర్మాణం పనులు పూర్తయిన ఇళ్లకు రూ. లక్ష కూడా చెల్లింపులు జరిగాయి.ఇంకా త్వరితగతిన పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ సహా జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఇందిరమ్మ లబ్ధిదారులను మోటివేట్ చేస్తున్నారు. ఇది ఒకింత ఫలితాన్నిస్తున్నా, ఇంకా పూర్తి స్థాయిలో ప్రగతి కనిపించడం లేదు. లబ్ధిదారుల్లో చాలా మంది ఎందుకనో ఇళ్ల నిర్మాణాల విషయంలో వెనకడుగు వేస్తున్నారు. స్థానిక అధికారులు చొరవ తీసుకుని అన్ని ఇళ్లు గ్రౌండింగ్ అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు.

### వర్షాలు కురిసి ఇసుక లేక ఇందిరమ్మ ఇండ్లకు బ్రేక్.....

వర్షాలు పడడంతో వాగుల్లో వరదలు వచ్చి వాగుల నుండి ఇసుకను తోడుకునే అవకాశాన్ని కోల్పోయామన్నారు. వాగుల్లో నీటి వరద రవడంతో ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడినది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కూడా ఆగిపోయినాయి.మండల పరిధిలో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్ విషయంలో ఆశించిన ప్రగతి కనిపించడం లేదని ఉన్నతాధికారులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం ఇక్కడి అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు. తాండూర్ మండలపరిధిలో 617 ఇళ్లకు కేవలం 183 ఇళ్లు మాత్రమే గ్రౌండింగ్ కావడంపై కలెక్టర్ వార్డు ఆఫీసర్ల పనితీరును ప్రశ్నించారు.

### ఆర్థిక తోడ్పాటు..

ఆర్థిక పరిస్థితి సహకరించని లబ్దిదారులకు అవకాశం ఉన్నచోట మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ కింద రూ. 1 లక్ష వరకు రుణం మంజూరు ఇప్పించి బేస్మిట్ లెవెల్ వరకు ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి చేసుకునేలా కూడా అధికారులు లబ్దిదారులను ప్రోత్సహిస్తున్నారు. పైలెట్ గ్రామాల పై కూడా ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి పనులు జరిగేలా చూస్తున్నారు. మార్కింగ్ చేసిన ప్రతి ఇంటి నిర్మాణం పునాది, గోడలు, రూఫ్ లెవెల్ దశలను దాటుకుని పూర్తి స్థాయిలో నిర్మాణాలు



జరిగేలా లబ్దిదారులకు తోడ్పాటును అందించాలని కలెక్టర్ అన్ని స్థాయిల అధికారులకు సూచించడంతో ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో ఇప్పుడిప్పుడే కొంత మేర పురోగతి కనిపిస్తోంది.

### ట్రాక్టర్ కిరాయిపై దృష్టిపెట్టాలి..

ఇందిరమ్మ ఇళ్ల కు ఇసుక ఫ్రీ చేయడం బాగానే ఉన్నప్పటికీ, ఇసుకను రవాణా చేస్తే ట్రాక్టర్‌ల కిరాయిపై నియంత్రణ లేకపోవడంతో ట్రాక్టర్ యజమానులు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. దీంతో ఇసుక ఖర్చు చారాణా ముర్గీ.. బారణా మసాల చందంగా మారింది. ట్రాక్టర్ ల రవాణా ఛార్జీల పేరిట జరుగుతున్న ట్రాక్టర్ల దోపిడీని నియంత్రించాల్సిన అవసరం ఉంది. కిలో మీటరు లెక్కన రవాణా ఛార్జీలు వసూలు చేసేలా ఉన్నతాధికారులు ఓసారి ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి వారిని ఒప్పించాల్సిన అవసరముంది. అధికారులు తీసుకోవాలని ఇందిరమ్మ లబ్ధిదారులు వాపోతున్నారు.తాండూరు మండల పరిధిలోని విడిశెట్టిపల్లి గోనూర్ మధ్యలో ఇసుక పుష్కలంగా ఉన్న హైకోర్టు నుండి స్టే ఉండడంతో అక్కడినుండి ఎవరికి ఇసుక ఇవ్వడానికి ప్రభుత్వ అధికారులు చొరవ చూపడం లేదు. దీనితో రాత్రి వేళలలో గ్రామాలకు చెందిన ఇసుక మాఫియా రెచ్చిపోయి వీరిశెట్టి పల్లె వాగు నుండి ఒక్కో ట్రాక్టరు ఎనిమిది వేల రూపాయలకు అమ్ముకుంటున్నారు.సంబంధిత శాఖల అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో వారి యొక్క దండ మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది. రాత్రి వేళలో వీరిశెట్టిపల్లి గోనూరు నుండి ప్రతిరోజు 8 నుండి 9 ట్రాక్టర్లు ఓ రాజకీయ నాయకుడు కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు.

గతంలో వీర్శెట్టిపల్లి గ్రామానికి జర్మప్ప అనే వ్యక్తిపై ఉస్కా వ్యాపారులు దాడి చేయడంతో పోలీస్ స్టేషన్ వరకు ఈ పంచాయతీ కొనసాగింది. అయినా ఇసుక మాఫియా కనుసైగలలో ఇందిరమ్మ ఇండ్లకు ఒక ఇసుక ట్రాక్టర్ కు 8000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి.

### ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అనుమతులు ఎంపీడీవోలకు ఇవ్వాలని ఇందిరమ్మ లబ్ధిదారుల ఆవేదన....

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కి సంబంధించిన వాటిని పంచాయతీరాజ్ అధికారులు చూస్తున్నారు ముగ్గు వేయడం మొదలు నుండి ఇల్లు పూర్తయ్యేంతవరకు గ్రామపంచాయతీ సెక్రెటరీ ఫోటో క్యాప్సిల్ చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక గాని బిల్లులు గాని అందడం జరుగుతుంది కానీ ఇసుక అనుమతులు మాత్రం.. రెవెన్యూ శాఖకు ఇవ్వడంతో ఇందిరమ్మ లబ్ధిదారుల మొదలైన తిప్పలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అనుమతులు కావాలంటే ఎనలేని షరతులు... ఇసుక ఉచితం అని ప్రభుత్వం అంటూ ఉంటే రెవెన్యూ శాఖ మాత్రం ఇసుక అనుమతులు కావాలంటే రెండు మూడు రోజులు ఆఫీసు చుట్టూ తిరగవలసిందే..... దీనితో ఇందిరమ్మ ఇండ్లు పురోగతికి భారీగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి...

### హౌసింగ్ ఏఈ అనుమతుల ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి అనుమతి ఇచ్చిన... రెవిన్యూ శాఖ పరిధిలో అలసత్వంతో ఇసుక అనుమతులు లేక తాండూరు మండలంలో వివిధ దశలలో ఆగిపోయిన ఇందిరమ్మ ఇల్లు...

ఇండ్ల నిర్మాణం చేపట్టకపోతే ఇందిరమ్మ ఇల్లు రద్దు చేస్తాం అంటున్న అధికారులు. ఇప్పటికే ఇండ్ల నిర్మాణం చేపట్టని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్లు తొలగించడం జరిగిందని ఆయా గ్రామాల నాయకుల వెల్లడి ఇటు చూస్తే వర్షాకాలం అటు చూస్తే ఇసుక ఇబ్బందులు ఈ ఇబ్బందిలో ఇండ్ల నిర్మాణం ఎలా చేపట్టాలని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి. అధికారులు మాకు ప్రభుత్వము నుండి వచ్చే ఉచిత ఇసుకను తక్కువ ధరలకు అందే విధంగా ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

# విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకం

- వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్
- ఉల్లాసంగా.. ఉత్సాహంగా..వికాస్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు....



**వికారాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** వికాస్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు శనివారం నాడు క్లబ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన స్వాగత ( FRESHERS DAY) వేడుకలు ఉల్లాసంగా, ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమని,ఈ దశలోనే జీవితం మలుపు తిరిగి భవిష్యత్తు నిర్మాణం జరుగుతోందని అన్నారు.ఈ దశలో ఉన్నత లక్ష్యం పెటుకొని దానికి అనుగుణంగా ప్రణాళిక ను రూపొందించుకొని కాలం వృధా చేసుకోకుండా విద్యను అభ్యసిం చాలని పేర్కొన్నారు. విద్యార్థి విద్యతో పాటు క్రమశిక్షణను అలవరచుకోవాలని, శీల నిర్మాణం చేసుకోవాలని అన్నారు. మనం ఉన్నతంగా ఎదగడానికి మనకు సమాజం కావాలి,ఎదిగిన తర్వాత సమాజానికి మనం కావాలి, అందుకే మనం సమాజం ఎదిరి చూసేలా ఎగదాలి అని ఉద్బోధించారు. మనం జీవితంలో ఏమీ కావాలనుకున్న మనపైనే ఆధారపడి ఉంటుందన్నారు. తల్లిదండ్రులపట్ల, గురువుల పట్ల, దేశం పట్ల గౌరవాన్ని కలిగి ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మాణం చేసుకోవాలని అన్నారు. అధ్యాపకులు రామచందర్, నర్సింలు,వరలక్ష్మి, ఖదీర్,కిష్టయ్య, వనిత, పలువురు సీనియర్,జూనియర్ విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి.




# మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవ పక్షం

- తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు
- జిల్లా ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా
- మండలానికి పెద్దన్న పాత్ర పోషిస్తూన మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 20): మండలం పరిధిలోను పలు గ్రామాలు తాగినటి కి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా తెలిపారు బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం కోకట్ బాణాపూర్,ఎన్కేపల్లి, గ్రామలలో నూతన బోర్లు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ... వేసవికాలం రాకముందే ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూసేందుకు ముందుగా గుర్తించిన చేవెళ్ల ఎంపీ కొండాతో మాజీ ఎంపీపీ భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా మాట్లాడి ఎంపీ నిధుల ద్వారా ఎక్కువ మొత్తం బోర్లు మంజూరు చేయించారు వెంటనే స్పందించిఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో మాట్లాడి అవసరానికి మించి బోర్లు మంజూరు చేయించడం జరిగింది మాజీ ఎంపీపీ జిల్లా కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా మండలంలో భాజపా కార్యకర్తలకు భరోసా ఇస్తూ మండలానికి పెద్దన్న పాత్ర పోషిస్తూ ముందుకు నడిపిస్తున్నం దుకు ఆయనకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కొకట్ గ్రామ పెద్దలు నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ భాజరప్ప, రాజేందర్ రెడ్డి,రామయ్య నాయక్ మల్లేశం శ్రీనివాస్ రెడ్డి వడ్ల శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నకు నేస్తంగా నూతన విత్తనాలు

# కీసర మండలంలో రైతు వేదిక ఆధ్వర్యంలో పంపిణీ

**కీసర, సెప్టెంబర్ 20 (మేజర్ న్యూస్):** జూన్ 3వ తేదీని పురస్కరించుకొని "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" కార్యక్రమం కీసర రైతు వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు ఎంటీయూ-1010 రకం వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ విత్తనాలను వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అందించారు. అనంతరం డాక్టర్ ఈ. నర్సయ్య, ఏఓ మాధవిలత రైతు పొలాలను పరిశీలించారు. డాక్టర్ నర్సయ్య మాట్లాడుతూ "ఈ పథకం ఉద్దేశం ప్రకారం, రైతులు పండించిన విత్తనాలను తమ గ్రామంలోని ఇతర రైతులకు పంచుకోవాలి. ఒకరి దగ్గర నుండి మరొకరు విత్తనాలు పంచుకోవడం వల్ల పెట్టుబడి తగ్గి ఆదాయం పెరుగుతుంది" అని వివరించారు. ఈ సందర్భంగా కీసర, చీర్యాల గ్రామాల రైతులు కందాడి రఘుపతిరెడ్డి, రామిడి సంతోష్ రెడ్డి, జిన్నారం సత్తిరెడ్డి పొలాలను సందర్శించి




సూచనలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పైసలే లేవు... పండుగ నిర్వహణ ఎలా?

● పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారిన పండుగ ఏర్పాట్లు ● సంవత్సరం గడిచినా విడుదల కాని గత సంవత్సరపు పండుగ ఎస్ఎఫ్‌సీ నిధులు

● ఆర్థిక, మానసిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ప్రభుత్వ ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి




**మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) :** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ అతిపెద్ద పండుగ.. గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జనాభాకనుగుణంగా గ్రామపంచాయతీల్లో ఉన్న జనరల్ ఫండ్ నుండి నిధులు వాడుకునే వెసులుబాటు ఉండడంతో గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ పండుగ వేడుకల కోసం ఘనంగా ఏర్పాట్లు చేసేవారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగిసి పంతొమ్మిది నెలలు దాటినా ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు. అప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులే అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలను నెట్టుకొస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో గ్రామాలకు వచ్చే సెంట్రల్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ ఫండ్స్ నిలిచిపోయాయి. కాగా నేటి నుండి బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతున్న దృష్ట్యా, పంచాయతీ కార్యదర్శులకు గుబులు పుట్టుకుంది. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేకపోవడం, ఉన్న ఖాతాలను ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో అవి అమలు అయ్యేలా కనిపించడం లేదు. పైసలే లేవని... పండుగ నిర్వహణ ఎలా చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 23 గ్రామపంచాయతీలకు గానూ పెద్ద గ్రామపంచాయతీలకు 50 వేలు, చిన్న గ్రామపంచాయతీలకు సుమారు 20 వేలు వరకు ఖర్చు అవుతుందని, ఇప్పటికే అప్పులు చేసి గ్రామపంచాయతీల్లో చిన్న, చితకా పనులు చేశామని, పండుగ కోసం మళ్లీ అప్పులు తెచ్చి ఏర్పాట్లు చేయాలంటే ఆర్థిక భారం తలకు మించిన భారంగా మారుతుందని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ప్రత్యేకాధికారులు ఉన్నా వారు ఆర్థిక విషయాల్లో పట్టించుకోవడంలేదని వాదన.

★ సంవత్సరం గడిచినా విడుదల కాని గత సంవత్సరపు ఎస్ఎఫ్‌సి పండుగ నిధులు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించాలని గ్రామపంచాయతీకి 50వేలు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిధుల నుండి విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయగా, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా ఏర్పాట్లు చేవారు. జిపి ఖాతాలు ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో సంవత్సరం గడిచినా ఆ నిధులు ఇంకా ట్రెజరీలోనే మూలుగుతున్నాయి. మళ్లీ పండుగ రూపంలో కార్యదర్శుల నెత్తిన పిడుగు పడినట్లయింది. పండుగ నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

★ మానసిక, ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు మాత్రమే...

రాష్ట్రంలో మానసిక, ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు మాత్రమే.. ఇరవై నెలలుగా సెంట్రల్, స్టేట్ ఫైనాన్స్ నిధులు నిలిచిపోవడం , జిపిల్లో డబ్బులు లేకపోవడంతో ఒక్కో పంచాయతీ కార్యదర్శి ఇప్పటి వరకు సుమారు రూ. 2 లక్షల నుండి 5 లక్షల వరకు అప్పులు తెచ్చి ఖర్చు పెట్టినట్లుగా సమాచారం. ఓ వైపు గ్రామాల్లో చిన్న సమస్య వచ్చినా ప్రజలు, నాయకులు విరుచుకుపడేది , మరో వైపు ఉన్నతాధికారులు విరుచుకుపడేది కార్యదర్శులపైనే. ఎవరికీ కోపం వచ్చినా బలయ్యేది జిపి కార్యదర్శులే, గ్రామాల్లో పనులు చేసి అప్పులపాలయ్యామని, గత సంవత్సరం పండుగ నిధులు ఇంకా రాలేదని, మళ్లీ పండుగ నిర్వహణ అంటే చాలా కష్టంగా మారుతుందని పలువురు కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గత సంవత్సరపు పండుగ నిధులు విడుదల చేసి, నేటి నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు నిధులు విడుదల చేయాలని జిపి కార్యదర్శులు కోరుతున్నారు.

# రెయిన్‌బో పబ్లిక్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

● ఆకట్టుకున్న చిన్నారి బాలబాలికలు, ఉపాధ్యాయినీలచే అలంకరించిన బతుకమ్మలు ● బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించిన పాఠశాల డైరెక్టర్ మంతాపురం జగన్



బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తున్న పాఠశాల డైరెక్టర్ మంతాపురం జగన్



బతుకమ్మ సంబురాల్లో రెయిన్‌బో పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలోని రెయిన్‌బో పబ్లిక్ స్కూల్లో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. విజయదశిమి సెలవుల నేపథ్యంలో పాఠశాల డైరెక్టర్ మంతాపురం జగన్ ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారి బాలబాలికలు, ఉపాధ్యాయినీలు రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పాఠశాల గ్రౌండ్‌లో ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మలను కచోట ఉంచి తెలంగాణ సంప్రదాయానికి ప్రతీయ అయిన బతుకమ్మ పాటలతో చిన్నారి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబురాలు జరుపుకున్నారు. ఈసదర్భంగా పాఠశాల డైరెక్టర్ మంతాపురం జగన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షాలిఎడ్విన్, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎడ్యుకాజ్ అకాడమీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20):** కేశంపేట మండల కేంద్రంలోని ఎడ్యుకాజ్ ఆకాడమీ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లులు బతుకమ్మలను తయారు చేసి వాటి చుట్టూ ఆడుతూ, పాడుతూ సంబరాల ను నిర్వహించారు. బతుకమ్మ సంబరాల సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉశ్వషిని, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫించన్లు పెంచాలంటూ గ్రామ పంచాయితీ ముట్టడి




కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఫించన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఫించన్‌దారులు కేశంపేట మండలం వేములనర్వ గ్రామ పంచాయితిని ముట్టడి చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల గ్రామ పంచాయితీ ముట్టడి అనంతరం పంచాయితీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను, నాయకులు మల్లయ్య, రమేష్, యాదయ్య, నవీన్‌కుమార్, స్వామి, వేపచెట్టు యాదయ్య, అంజయ్యలతో పాటు ఫించన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్




**మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) :** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్ సూచించారు. శనివారం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయన్నారు. మనుషులతో పాటు పశువులు కూడా ప్లాస్టిక్ వలన అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తోటి వారికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సేకరణ వాహనాలలో మాత్రమే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ గౌతమ్ వీరా చవాన్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామస్తులు సుధాకర్, పుల్లయ్య, అన్నపూర్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడి మృతి

● మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ● అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) : మండలంలోని బండలేమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇంద్రోజ్ ఆంజనేయులు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతదేహన్ని సందర్శించి, మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళలర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మృతుడు ఇంద్రోజ్ ఆంజనేయులు పార్టీకి ఎంతో సేవ చేశారని గుర్తుచేశారు. గ్రామంలో కారోబార్‌గా, వ్యవసాయ కూలీలకు, రైతులకు అండగా నిలిచారని వారి సేవలను గుర్తుచేశారు. గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడిని కోల్పోవడం పార్టీకి, గ్రామానికి తీరని లోటని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యాల ఐలయ్య, మాజీ డైరెక్టర్ ఎల్ మల్లేష్, సీనియర్ నాయకులు నాతి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# యూత్ డిక్లరేషన్ ఒక మోసం... మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** యూత్ డిక్లరేషన్ ఒక మోసం అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. శనివారం ఆయన వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బిఆర్ఎస్ భవన్ (బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం)లో వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతకు మాయ మాటలు చెప్పి, రెచ్చగొట్టి, ధర్నాలు చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా గద్దెనెక్కాక వారిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు కనీసం వారు నిర్వహించిన పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించకుండా ఎన్నో అవకతవకలు చేసి యువత, నిరుద్యోగుల జీవితాలతో దుర్మార్గంగా ఆడుకుంటుందన్నారు.

కాంగ్రెస్ వస్తే యువత బతుకులు మారుతాయని పొరపాటు పడ్డారని, కానీ కాంగ్రెస్ సర్కార్ మొండిగా వ్యవహరిస్తూ యువకులు, నిరుద్యోగుల విషయంలో తప్పుల మీద తప్పులు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ప్రశ్నించొద్దు అన్నట్టు నిరంకుశంగా వ్యవహరిస్తున్నదన్నారు. నిరుద్యోగులపై లాఠీలను ప్రయోగించి రక్తాన్ని కండ్ల చూసిందన్నారు. రేవంత్ చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి రాజీవ్ యువ వికాసం పథకానికి లక్షల మంది తెలంగాణ యువత నమోదు చేసుకున్నారని, కానీ ఈ పథకం కూడా మిగతా హామిల వలె మోసం అని తెలిసిందని ఆయన తెలిపారు. యువ వికాసం పథకం చివరకు వికసించకుండానే పోయిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి మోసపూరిత కుట్రలను యువకులు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, ఎస్సీ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, మండల యువజన విభాగం జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, లింగం, నవీన్, వెంకటయ్య గౌడ్ మరియు వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల యువజన విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

- **ప్లాస్టిక్ ను నివారించకుంటే భవిష్యత్తులో అనేక అనర్థాలు**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు టి.సదానంద రెడ్డి**
- **అనంతగిరిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం**

వికారాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):

పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు టి.సదానంద రెడ్డి తెలిపారు. శనివారం స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని అనంతగిరి బండబావి అటవీ ప్రాంతంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు టి. సదానంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా రాణి రుద్రమదేవి ఫౌండేషన్, యజ్ఞ ఫౌండేషన్, వికారాబాద్ ఐటి ఉద్యోగుల సంఘం ఉద్యోగులు కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్లాస్టిక్ ను నివారించకపోతే ప్లాస్టిక్ భూమిలో పొరగా ఏర్పడడం వల్ల భూమిలో నీరు ఇంకి పోకుండా వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఆహార పదార్థాలు అటవీ ప్రాంతంలో తిని ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడే విడిచి పెట్టడం వల్ల పశువులు, పక్షులు తిని మరణించే అవకాశం ఉందని తెలిపారు. గత 2014 నుంచి ఇప్పటి వరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ వల్ల దేశంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, ఇంకా మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని పిలుపునిచ్చిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు బాధ్యతతో పాల్గొని, స్వచ్ఛ భారత్ ను ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి, యజ్ఞ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఉజ్వల్, బీజేపీ నాయకులు అమరెందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శివరాజ్ గౌడ్, బస్వలింగం, రఘు, సుధాకర్, మల్లేశం, శ్రీనివాస్, ఐటి ఉద్యోగులు శ్రీకాంత్ రెడ్డి, హేమంత్, పద్మనాభం, దినేష్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.








# కేఆర్కే రెడ్డి వైఎస్సార్ డి.ఎడ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):**
కీసర మండలంలోని కేఆర్కే రెడ్డి మరియు వైఎస్సార్ డి.ఎడ్ కళాశాలలో బతుకమ్మ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు, విద్యార్థులు, అధ్యాపక బృందం, ప్రిన్సిపాల్‌లు, చైర్మన్ కలిసి ఆటపాటలతో, కోలాటాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను పాటిస్తూ ఆడపడుచుల గౌరవాన్ని నిలబెట్టే బతుకమ్మ వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి.

ఈ కార్యక్రమంలో చైర్మన్ రాధాకిషన్ రెడ్డి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేకతతో జరుగుతుంది. ఇది మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక" అని పేర్కొన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ పద్మా దీపిక, వైఎస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, సాంస్కృతిక ఇంచార్జ్ అనురాధ బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందం వ్యక్తం చేశారు.



## నేడు పుట్టినరోజు సందర్భంగా, అనాధ పిల్లలకు
# భోజనము మరియు బట్టల పంపిణీ...

- **జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ మాజీ అధ్యక్షులు అరిగే సుధాకర్**

**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):**
వికారాబాద్ జిల్లా సర్వే లాండ్స్ రికార్డ్స్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుతం సెంట్రోల్ యూనియన్‌లో పనిచేస్తున్న అరిగే సుధాకర్ పుట్టినరోజు సందర్బంగా గత 20 సంవత్సరాలుగా బట్టల పంపిణీ,వృద్ధురాన్లకు దుప్పట్ల పంపిణీ, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు, నిర్వహిస్తున్నారు. 2015వ సంవత్సరంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్పందించి ఆస్ట్రేలియా యూనివర్సిటీ వాళ్లు గౌరవ డాక్టరేట్ ఇచ్చినారు. 2023 వ సంవత్సరంలో అంబేద్కర్ సేవా పురస్కారం హైదరాబాదు నందు తీసుకున్నారు. వృత్తిరీత్యా సర్వే పనుల ద్వారా రైతులకు ప్రభుత్వానికి పని చేస్తూ సమయం దొరికినప్పుడల్లా ప్రజలకు సేవ చేస్తూ ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ పొంగిపోయి వెనుకడుగు వేయలేదు. రాబోవు తరం వారికి సమాజ సేవలో ప్రజల పట్ల ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ మార్గదర్శిగా ఉండాలని పుట్టినరోజు నాడు కొంతమందికైనా సహాయం చేయాలని నేడు హైదరాబాద్ లోని ప్రముఖ బేతేని సొసైటీ లో గల అనాధ పిల్లలకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరిగే సుధాకర్ మాట్లాడుతూ.... నా వెనుక ఉండి నాకు సహకరిస్తున్న కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# రాంపల్లిలో విద్యుత్ అధికారుల బస్తీ బాట




**కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):**
రాష్ట్ర ట్రాన్స్‌కో సీఎండీ ఆదేశాల మేరకు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మండల ట్రాన్స్‌కో ఏఈ మురళీకృష్ణ రాంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ప్రజలతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.
గ్రామస్తులు ఏఈకి తమ సమస్యలను వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిచెట్లు పెరగడం వల్ల ప్రమాదకర పరిస్థితి నెలకొన్నదని, విద్యుత్ తీగల క్రింద చెట్లు అధికంగా పెరగడం వలన తరచూ విద్యుత్ అంతరాయాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరగా, ఏఈ మురళీకృష్ణ సంబంధిత సిబ్బందికి సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది జంగయ్య, నర్సింహ, యాదగిరి, ప్రభు పాల్గొన్నారు.

# బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

- **ఆనందం, ఐకమత్యం నింపాలని ఆకాంక్ష**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (సెప్టెంబర్ 20): తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరగనుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయన బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



ఆదివారం నుంచి ఎంగిలి పూలతో ప్రారంభమై, సద్దులతో ముగిసే ఈ తొమ్మిది రోజుల పండుగలో పల్లెలు, పట్టణాలు పూలతో మురిసిపోతాయని, మహిళలు పిల్లలతో కలిసి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ సాంస్కృతిక సందడి నెలకొల్పుతారని అన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలనుంచి విముక్తి కలగాలని, ఐకమత్యం నెలకొనాలని ప్రకృతి మాత బతుకమ్మను ప్రార్థిస్తున్నానని చామకూర మల్లారెడ్డి ఆకాంక్షించారు.

# విద్యార్థులు తమ కలలను నిజం చేసుకోవాలి

- దేశం, ధర్మం, తల్లిదండ్రుల కోసం శ్రమించాలి
- సీబీఐ జాయింట్ డైరెక్టర్ జే.డీ లక్ష్మినారాయణ



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20):** విద్యార్థులు తమ కలలను నిజం చేసుకుంటూ దేశం, ధర్మం, తల్లిదండ్రుల కోసం నిరంతరం శ్రమించాలని సీబీఐ జాయింట్ డైరెక్టర్ జే.డీ లక్ష్మినారాయణ అన్నారు. సత్యసాయి సేవ సంస్థలు రంగారెడ్డి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో శనివారం కేజీఆర్ గార్డెన్‌లో మావనతా విలువలపై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీబీఐ జాయింట్ డైరెక్టర్ జె.డి లక్ష్మినారాయణ హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. సమాజం గర్వించదగ్గ స్థాయిలో తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా భావించేటట్టు దేశానికి విలువైన ఆస్తిగా తమను తాము మలుచుకోవాలన్నారు. దేశం మనకేమిచ్చిందని కాకుండా దేశానికి మనం ఏం ఇస్తున్నామో ఆలోచించాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్టులు మల్లేష్, గంప నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.... మనకు నిజమైన హీరోలు సినిమా వాళ్లు కాదని, దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికులు, తమ కోసం ఆహర్నిశలు పాటుపడుతున్న తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు నిజమైన హీరోలని తెలిపారు. దేశం, ధర్మం కోసం జీవితాన్ని ఆర్పించడమే నిజమైన మానవత విలువకు చిహ్నం అన్నారు. విద్యార్థులు ఆలోచించి అడుగులు వేయాలన్నారు. చిన్న తప్పు జరిగిన జీవితంలో సరిదిద్దుకోలేమన్నారు. భవిష్యత్తులో దేశం కోసం నిరంతరం పాటుపడాలన్నారు. నార్కోటిక్స్ విభాగం ఎస్పీ కృష్ణమూర్తి మాట్లాడుతూ....



మాట్లాడుతున్న జే.డీ లక్ష్మినారాయణ

విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. చెడువ్యాసనాలు జీవితాలను బలి తీసుకుంటాయన్నారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవ సంస్థ రాష్ట్ర ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ రేగళ్ల అనిల్‌కుమార్, రాష్ట్ర విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ హరినాథ్‌రెడ్డి, డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ కె.కృష్ణకుమార్, సత్యసాయి సేవ సంస్థల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరిరావు, గోపాలచారి, చేవెళ్ల సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి, సత్యసాయి సేవ సంస్థల సభ్యులు, ప్రభుత్వ, వివేకానంద, శ్రీచైతన్య, బీజేఆర్ కళాశాలల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి : ఎంపీ ఈటెల రాజేందర్



శామీర్ పేట,మేజర్ న్యూస్(సెప్టెంబర్20): రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలిని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు.ప్రధాని మోడీ జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని బీజేపీ కేంద్ర కమిటీ దేశవ్యాప్తనగా నిర్వహిస్తున్న సేవపక్షం కార్యక్రమంలో భాగంగా శనివారం మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో శామీర్ పేట బీజేపీ అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరా జ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రార ంభించారు. రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశా రు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులను కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ నాయకులు హై మావతి రెడ్డి, బీర్కూరి వెంకటేష్, మామిళ్ల అశోక్, ఆల ఇందిరా రాజి రెడ్డి, మల్యాల మహేష్, కైరా యాదగిరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టలను ఖండిస్తున్నాం




కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): ప్రజా సమస్యలపై పోరాటంతో ప్రభుతాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టలతో నిర్భందించడం తగదని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ హెచ్చరించారు. శనివారం ఎలక్ట్రీసిటీ ఉద్యోగుల యూనియన్ కార్మికుల జీతాలు పెంచాలని చలో హైద్రాబాద్ పిలుపు నివ్వడంతో పోలీసులు ముందస్తుగా బాల్‌రాజ్‌ను హౌజ్ అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం కార్మికులు సమస్యలను పరిష్కరించకుండా ప్రశ్నిస్తున్న నాయకులను నిర్భందించడం సమంజసం కాదని బాల్‌రాజ్ ప్రశ్నించారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్టు...

### కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 20):** బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి గంజాయి తాగుతూ పట్టుబడిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై వినోద్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం ...కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్ పల్లి సమీపంలో పాలిష్ యూనిట్లో బీహార్ రాష్ట్రానికి చెందిన మమ్మద్ ముస్తాకిన్ దగ్గర 130 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అట్టి వ్యక్తి గంజాయి ఎవరు సరఫరా చేస్తున్నారు, ఎక్కడ నుండి వస్తుంది అన్న కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.గంజాయి దొరికిన ఎండి ముస్తాకిన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సదుపాయాలు

- రైతులకు న్యాయమైన చెల్లింపులు : జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- సమిష్టి కృషితో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచనలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 20):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 కాలానికి సంబంధించిన ధాన్యం సేకరణ ఏర్పాట్లపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, సొసైటీ చైర్మన్లు బొమ్మల పల్లి నర్సింలు యాదవ్,మధుకర్ రెడ్డి, రాంరెడ్డి, ఏఓలు, ఎఈవోలు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇంచార్జ్లు మరియు రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా,జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వాటికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబెట్టి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వరికోత సమయంలో వరినూర్పిడి యంత్రాల వారితో సమన్వయం చేసుకుని, క్రమపద్ధతిలో ధాన్యం కేంద్రాలకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సన్నవడ్ల కొనుగోలు సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఒకే కేంద్రంలో సన్నవడ్లకు మరియు దొడ్ల వడ్లకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. సన్నవడ్ల గన్ని బస్తాలపై 'S అక్షరం, జిల్లా కోడ్, సెంటర్ కోడ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సన్నవడ్ల-దొడ్ల వడ్ల లోడులను వేర్వేరుగా రైస్ మిల్లులకు పంపించి, వాటి వివరాలను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయాలని సంబంధిత కేంద్రాల ఇంచార్జ్‌లకు సూచించారు.రైస్ మిల్లుల యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ, సన్నవడ్ల దిగుమతుల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిని వేరుగా లాట్లు వేసి ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయాలని కోరారు. రైతులు ధాన్యం మిల్లులకు దిగించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలోపే నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి చెల్లింపులు జరుగుతాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.చివరిగా, ధాన్యం సేకరణలో పాల్గొనే అన్ని అధికారులు, సొసైటీలు, రైస్ మిల్లర్లు సమిష్టిగా కృషి చేస్తే జిల్లాకు మరియు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## తల్లిని హతమార్చిన కొడుకు

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)**

నవ మాసాలు మోసి పెంచి పెద్ద చేసి ఒక ఇంటికి అల్లుడిని చేసింది. మద్యానికి బానిసై భార్యతో గొడవపడి వస్తే ఆదరించి అన్నం పెట్టింది. డబ్బుల కోసం నిద్రిస్తున్న తల్లి పై హత్య చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం .. మండల పరిధిలోని రేగడి ఘనపూర్ గ్రామానికి చెందిన గొంగుపల్లి నర్సమ్మ(70) కు నలుగురు కొడుకులు. మూడవ కొడుకు జంగయ్య పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామానికి చెందిన మహిళతో వివాహం చేసుకొని ఇల్లరికంగా వెళ్లి అక్కడే భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడు. మద్యం కు బానిసై ఎప్పుడు గొడవపడేవాడు. ఆరు నెలల క్రితం భార్యతో గొడవ పడి తల్లి దగ్గరికి వచ్చాడు. ఓ ప్రైవేట్ వైద్య కళాశాలలో పనిచేస్తూ వచ్చిన డబ్బులతో జల్సా చేస్తూ ఉన్నాడు. శుక్రవారం రాత్రి ఏమి జరిగిందో తెలియదు ఉదయం తల్లి గాయాలతో మృతి చెంది పడి ఉంది. శనివారం మధ్యాహ్న సమయంలో మద్యం మత్తులో తన తల్లి లేవడం లేదని చుట్టుపక్కల వాళ్లకు తెలిపాడు. వెంటనే గ్రామస్తులు వెళ్లి చూడగా ఆమె తలపై గాయాలై మృతి చెందింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా కొడుకే హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు సమాచారం. గతంలో కూడా భార్య తండ్రిని హత్య చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.






# ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కుల్కచర్ల మండల పరిధిలోని బండమీది తండా, గండి చెరువు తండా, రాంనగర్, కుల్కచర్ల, చెల్లాపూర్ అనేక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ వేడుకలు ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ తెలంగాణ దుస్తులైన లంగావోణి, చీరలు ధరించి పండుగ శోభను తీసుకొచ్చారు. పాఠశాల ఆవరణలన్నీ బతుకమ్మ పాటలతో, నృత్యాలతో మారుమోగాయి. విద్యార్థులు గుండ్రంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ సంప్రదాయ బతుకమ్మ ఆటను ప్రదర్శించారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటం పాటలు, బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొల్పడంతో విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని, ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలు మన సంస్కృతికి మరింత దగ్గరవుతారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.


బండమీది తండా పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు


రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలు


కుల్కచర్ల ప్రాథమిక పాఠశాలలో...

## బోడుప్పల్ శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

- విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను అలవార్చుకోవాలి
- పాఠశాల ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** బోడుప్పల్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తువులు ధరించి పూలతో అందమైన బతుకమ్మలను సిద్ధం చేశారు. పాటలు పాడుతూ, నృత్యాలతో ఆడిపాడుతూ పూల పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సామ శోభా రాణి, డైరెక్టర్ సామ సాయి అభిషేక్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాల ప్రతీకని ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను వివరించి, సాంప్రదాయాలను కాపాడుకోవడం యొక్క అవసరాన్ని తెలియజేశారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత అంగరంగ వైభవంగా మారింది.

## పెంచిన పెన్షన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):** దివ్యాంగులకు, వృద్ధులకు పెంచిన పెన్షన్‌ను వెంటనే అమలు చేసేలా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుల్కచర్ల పంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగులకు రూ.4వేల నుంచి రూ.6వేలు వెంటనే పెంచాలన్నారు. అ లాగే వృద్ధులు, స్త్రీలు వితంతువులు, ఒంటరి మహిళలు మొదలైన వారికి పెన్షన్లు రూ.4వేలకు పెంచాలన్నారు. అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతు మహిళల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శివాజీ రావణ్, ఉపాధ్యక్షులు దూల కాడి మొగులయ్య, ప్రధాన కార్యదర్శి కొదురుటి భాను ప్రకాష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లిలో రెండు బైక్‌లు డీ : ఇద్దరి పరిస్థితి విషమం

- సకాలంలో స్పందించి అంబులెన్స్ లోనే అత్యవసర వైద్యం అందించిన కీసర 108 సిబ్బంది

**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 20):** నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామం లక్కీ వైన్స్ దగ్గర రెండు బైక్ లు డీకొనగా ఇద్దరి పరిస్తితి విషమంగా మారింది. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి... రాంపల్లి గ్రామానికీ చెందిన ఆంజనేయులు ( 64) తన ద్విచక్ర వాహనంపై నాగారం వైపు వెళ్తున్నాడు. రాంపల్లి గ్రామ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కుమార్ (18) శ్రీకాకుళం వాసి రాంపల్లి వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో వీరు ఇరువురు ఎదురెదురుగా లక్కీ వైన్స్ దగ్గరకు రాగానే ఎదురెదురుగా బలంగా డికొట్టుకుని కింద పడ్డారు. ప్రమాదంలో వారు ఇరువురికి తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లారు.

వెంటనే స్థానికులు 108 అత్యవసర సేవలకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది ఈ.ఎమ్.టి. చిత్రం రవి పైలట్. ప్రభాకర్ లు అపస్మారకస్థితిలోకి పడి ఉన్న వారిని వెంటనే అంబులెన్స్ లోకి తీసుకోని అతవ్యసర వైద్య పరీక్షలు నిర్వహించి, ఆక్సిజన్ సరఫరా చేస్తూ బీపీ లెవెల్ పడిపోకుండా ఉండటానికి గ్లూకోజ్ ద్రవాలు ఎక్కిస్తూ అత్యవసర ట్రీట్మెంట్ అందిస్తూ ప్రాణాలతో నగరంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు. వారి ప్రాణాలను కాపాడారు.

ఈ మేరకు 108 సిబ్బందికి గాయలబారిన పడిన వారి కుటుంబ సభ్యులు కృత్జతలు తెలిపారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు


నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినిలు

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 20):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. సంప్రదాయబద్ధమైన వేషాధారణలో విద్యార్థులు ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్ బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో బతుకమ్మ సంబరాలు


శ్రీ నేతాజీలో బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 20):** కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో శనివారం ఎంగలి పూల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో విద్యార్థినిలు ఆటాపాటలతో అలరించారు. ఉపాధ్యాయులు బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ, కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కేఆర్కేలో బతుకమ్మ వేడుక



కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 20):బతుకమ్మ పండుగ వేడుకను కె.ఆర్.కె మరియు వై. యస్. ఆర్ డి.ఎడ్ కళాశాల్లో విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం వైభవంగా నిర్వహించారు. శనివారం కళాశాల చైర్మన్ రాధా కృష్ణన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో, కోలాటాలతో సందడి చేశారు. కార్యక్రమంలో కె ఆర్ కె కళాశాల ప్రిన్సిపల్ పద్మా దీపిక, వై. యస్. ఆర్ కాలేజి ప్రిన్సిపాల్ జ్యోతి, సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జి అనురాధ, సాంబారెడ్డి పాల్గోన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

### పాటలు, ఆటలతో విద్యార్థులు ఉత్సాహం



**మేడ్చల్,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 20):** మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.

వివిధ రకాల రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ విద్యార్థులు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సందడి చేశారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ, బతుకమ్మ అనేది జీవిత పండుగగా భావించబడుతుందని, తెలంగాణ సంస్కృతి–సాంప్రదాయాలకు ఇది విశిష్టతను చాటుతుందని తెలిపారు.

కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేయండి

**● ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరిన మామిడిపల్లి వెంకటేశ్వర కాలనీ ప్రజలు**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):
మామిడిపల్లి గ్రామం శ్రీ వెంకటేశ్వర కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు. శనివారం శ్రీ వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామం శ్రీ వెంకటేశ్వర కాలనీలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు, వీధి దీపాలు లేక తామంతా ఎంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నామని, కానీ ఇక్కడ తమ సమస్యలను పట్టించుకునేవారు లేరని అన్నారు. తమ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి



విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే స్థానిక మాజీ కార్పొరేటర్ శివకుమార్ ను వెంకటేశ్వర కాలనీ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసులు, వి రవిశంకర్, వి కులశేఖర్, బి రాజశేఖర్, వి కిరణ్ కుమార్, టి శ్రీనివాస్ రావు, పి రవికుమార్, టి శివకుమార్, ఎం అనిల్ కుమార్, డి శివకుమార్, డి విజయ్ కుమార్, ఎం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# విజయవంతమైన ఆరోగ్య శిబిరం



ఆరోగ్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్థులు

కొందుర్గు, మేజర్న్యూస్(సెప్టెంబర్ 20): ప్రధాన మంత్రి నరేంద్రమోడి 75వ జన్మదినం సందర్భంగా శనివారం మండల పరిధిలోని తంగళ్లపల్లిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు తంగళ్లపల్లి బిజేపి నాయకులు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా దేశంలోని 75వేల గ్రామాల్లో స్వస్త్ నారి-సశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా తంగళ్లపల్లిలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించగా మండల వైద్యాధికారిణి డాక్టర్ అమ్రిత జోసఫ్, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, ప్రమీల, జయమ్మలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో చెక్కల శ్రీనివాస్, ఎర్ర రవి, శివరాములు గౌడ్, చెక్కల లక్ష్మయ్య, సందీప్, మల్లేష్, కోట లక్ష్మయ్య, రవీందర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# డెంగ్యూతో ఎనిమిదేండ్ల చిన్నారి మృతి



కొత్తూర్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 20):
కొత్తూరు మండలంలోని ఎస్.బి.పల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరంతో ఎనిమిదేండ్ల చిన్నారి మృతిచెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... ఎస్బిపల్లికి చెందిన రమేష్‌కు ముగ్గురు సంతానం కాగా వారిలో రెండో కూతురు వసు ప్రియ (8) గ్రామంలోనే మూడవ తరగతి చదువుతోంది. గత కొన్ని రోజులుగా వాసు ప్రియ జ్వరంతో బాధపడుతూ ఉండడంతో రమేష్ తన కూతురును పక్క గ్రామమైన కోళ్లపడకల్‌లోని ఒక గ్రామీణ వైద్యుడి వద్ద చూపించినప్పటికి జర్వం తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం శుక్రవారం శంషాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వారు చికిత్స చేయలేమని చెప్పడంతో హైదరాబాద్ లోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

వైద్య చికిత్స కొరకు సదరు ఆసుపత్రిలో సుమారు లక్ష రూపాయలు ఖర్చు చేసినప్పటికి పరిస్థితి మరింత విషమించడంతో వాసుప్రియ శనివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతిచెందిన చిన్నారి ఇంటి పరిసరాలన్నీ శుభ్రంగా లేకపోవడం వల్లనే ఈ దుస్థితికి కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్య సమస్యల గురుంచి ఎవరు పట్టించుకోవడం లేదని అధికారులు సైతం ప్రజారోగ్యం పట్ల పట్టింపులేని దోరణి అవలంభిస్తున్నట్లు వారు వాపోయారు.

డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతిచెందడం పట్ల గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, లేకపోతే ఇలాంటి సంఘటనలు మరిన్ని జరిగే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.

# అభివృద్ధి దిశగా కొందుర్గు మండలం – డీసీసీ ఉపాధ్యక్షులు జితేందర్‌రెడ్డి

కొందుర్గు, మేజర్న్యూస్(సెప్టెంబర్ 20):
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కొందుర్గు మండలం అభివృద్ధి దిశగా సాగుతుందని డిసీసీ ఉపాధ్యక్షులు టి జితేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి 10కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, రేగడి చిల్కమర్రి-ముట్పూర్ మధ్యలో గల వాగుపై హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 80 లక్షలు మంజూరు అయ్యాయని, అలాగే ఉత్తరాస్‌పల్లి-ముట్పూర్ మధ్యలో గల వాగుపై హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 71 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. మండల కేంద్రంలో స్టేడియం నిర్మాణంతో క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుందని, అలాగే రెండు హైలేవల్ బ్రిడ్జిల నిర్మాణంతో రేగడిచిల్కమర్రి, ముట్పూర్, ఉత్తరాస్‌పల్లి గ్రామాల ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందులు తప్పుతాయని పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ముస్లింలకు అనుకూలమేన: షర్ఫుద్దీన్ హామేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):
తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్ పి) అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ముస్లిం సమాజానికి 12% రిజర్వేషన్‌కు అనుకూలంగా ఉందా... లేదా ? దీనిపై పార్టీ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ కోరారు. తెలంగాణ రాజ్యాధికారంలో ముస్లింల వాటా ఎంత ?తెలంగాణలో ముస్లింల జనాభా 12.68% ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి వాటా నామ మాత్రమేనని అన్నారు. తెలంగాణాలోని ముస్లింలకు చట్ట సభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడంవల్ల ప్రభుత్వ ఉద్యోగాలలో, నిధుల కేటాయింపులో, ఆర్థికంగా, అభివృద్ధి విద్యా పరంగా వెనకబాటుకు గురయ్యారని అన్నారు. ప్రస్తుతం 4% ముస్లిం రిజర్వేషన్ (బిసి-ఈ కేటగిరీలో) ఉన్నప్పటికీ, ముస్లిం సమాజం ఈ రిజర్వేషన్‌ను 12%కి పెంచాలని డిమాండ్ చేస్తోంది. ఈ అంశంపై టిఆర్ పి పార్టీ తమ వైఖరిని స్పష్టంగా తెలియజేయాలి.తీన్మార్ మల్లన్న బీసీల ఏకత్వాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఇటీవల ప్రకటించారు. ఈ పార్టీ ముస్లిం ఓబిసిల ప్రయోజనాలను బీసీ రిజర్వేషన్‌లో చేర్చుకుని 42% బిసి కోటా పెంపును సమర్థిస్తుందా, లేక ముస్లింలకు ప్రత్యేక 12% రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఉంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై టిఆర్ పి స్పష్టత ఇవ్వాలని కోరారు. ముస్లిం సమాజం రాజ్యాధికారం, ఉద్యోగ అవకాశాల, నిధుల కేటాయింపులో ఆర్థిక, విద్యా అభివృద్ధి సమాన వాటాను ఆశిస్తుందని, పార్టీ నుంచి నిజమైన సామాజిక న్యాయం, రిజర్వేషన్ హక్కులు, రాజ్యాధికారంలో సముచిత ప్రాతినిధ్యం కోరుకుంటోందనిజల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు.

# ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన నాసర్ ఖాన్ జీవనోపాధి కోసం తన భార్య పిల్లలతో కలిసి రెండు సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వచ్చి, మామిడిపల్లిలోని జల్సా రీజెన్సీ అపార్ట్మెంట్స్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్నారు. ఈనెల 17న సాయంత్రం 5గంటలకు నాసర్ ఖాన్ కూరగాయలు కొనడానికి మామిడిపల్లి గ్రామానికి వెళ్ళాడు, ఆ సమయంలో అతని భార్య నజ్నీ ఖాటున్(32) అతని ముగ్గురు పిల్లలు 1) దిల్నవాజ్ (11), 2) హమ్మత్ (09), 3) ఫవాద్ (6) ఇంట్లో ఉన్నారు. అతను దాదాపు గంట తర్వాత సాయంత్రం 6 గంటలకు తిరిగి వచ్చి చూడగా, అతని భార్య, పిల్లలు ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను తన భార్య పిల్లల గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీలభ్యం కాలేదు. అతని భార్య హిందీ, బిహారి భాషలు మాట్లాడుతుందని, ఆమె ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని ఉందని, నాసర్ ఖాన్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అమ్మ ఆగమనం... పులకించిన భక్తజనం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో యంగ్ ఇండియన్స్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దుర్గామాత ఆగమనం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి స్వాగతంలో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. దుర్గామాత నామ స్మరణల మధ్య భక్తితో జనం పులకించి పోయారు.యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి స్వాగతం మధుబన్ కాలనీ నుంచి మొదలై, డీజే ఆటపాటలతో భక్తి శ్రద్ధలతో శ్రీరామ కాలనీ వరకు కొనసాగింది. శ్రీరామ కాలనీ చేరుకున్న దుర్గామాత స్వాగతాన్ని ఆహ్వానిస్తూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ. దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీరామ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి కమిటీ సభ్యులు ఎంతో నిష్టగా తొమ్మిది రోజులు ఉపవాస దీక్షలు ఉండి పూజలు జరుపుతున్నామన్నారు.